నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

ఆదివారం 22 అక్టోబర్ 2023 | NALGONDA | పేజీలు : 12
SUNDAY, OCTOBER 22, 2023 | | PAGES




# సొంత గూటికి చెరుకు సుధాకర్

చెరుకు సుధాకర్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చిత్రంలో మంత్రులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, హరీశ్‌రావు

## అనుచరులతో కలిసి బీఆర్‌ఎస్‌లో చేరిక

**గులాబీ కుండువా కప్పి స్వాగతించిన మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు**

**తెలంగాణ భవన్‌లో మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరికల జోరు**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12కు 12 స్థానాల్లో గెలుస్తాం : మంత్రి కేటీఆర్**

IVలో..

టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుడైన డాక్టర్ చెరుకు సుధాకర్ తిరిగి తన సొంత పార్టీకి చేరుకున్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆయన్ని ఆహ్వానించారు. సుధాకర్‌తోపాటు ఆయన భార్య లక్ష్మి, కుమారుడు డాక్టర్ సుహాస్, అనుచరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మరోసారి 12కు 12 అసెంబ్లీ స్థానాల్లో బీఆర్‌ఎస్ పార్టీనే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్21(నమస్తే తెలంగాణ)



మధ్య పేజీల్లో..

# మరింత ఆసరా

**₹5,016కు చేరనున్న వృద్ధాప్య, వితంతు పింఛన్లు**

**ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులకూ ఆసరా**

**దివ్యాంగులకు 6,016 రూపాయలు**

**బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయంతో పెరుగనున్న పింఛన్ డబ్బు**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 4.66 లక్షల మందికి లబ్ధి**

**సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు**

మానవీయ కోణంలో అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ మరోమారు అసహాయుల వైపు నిలిచారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఆసరా పింఛన్లను గరిష్ఠ మొత్తంలో అందిస్తున్న బీఆర్‌ఎస్ సర్కారు మూడోసారి అధికారంలోకి వస్తే మరింత పెంచేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఇస్తున్న పింఛన్‌కు ఏటా రూ.500 చొప్పున పెంచుతూ దివ్యాంగులకు రూ.6,016, ఇతరులకు 5,016 రూపాయలు అందించనున్నది. ఈ విషయాన్ని బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో పెట్టడంతోపాటు సీఎం కేసీఆర్ స్వయంగా ప్రకటించడంపై వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ మాటంటే నిజమైనట్టేనని ధీమాగా చెప్తున్నారు. మొత్తంగా నల్లగొండ జిల్లాలో 2.11లక్షలు, సూర్యాపేట జిల్లాలో 1.50లక్షలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 1.04 లక్షల మందికి మరింత ఆర్థిక లబ్ధి చేకూరనున్నది. ప్రభుత్వంపై ప్రతి నెలా అదనంగా రూ.105 కోట్ల అదనపు భారం పడనున్నది. అభాగ్యుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ తీసుకున్న పింఛన్ పెంపు నిర్ణయంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్21(నమస్తే తెలంగాణ)



కోదండాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, పక్కన బీఆర్‌ఎస్ నేత బాలూనాయక్

IIIలో..

# దేవరకొండ ఖిలాపై మళ్లీ గులాబీ జెండా ఎగురవేద్దాం

- బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను చూసి విపక్షాలకు వణుకు
- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- పీఏపల్లి మండలం కోదండాపురంలో ఎన్నికల ప్రచారం ప్రారంభం



నల్లగొండలో పోలీస్ అమరులకు నివాళి అర్పిస్తున్న ఎస్పీ అపూర్వరావు, చిత్రంలో కలెక్టర్ కర్ణన్

## పోలీస్ అమరులకు సెల్యూట్

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని శనివారం జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్మృతి పరేడ్‌లో కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, ఎస్పీ అపూర్వరావు పాల్గొని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. వారి కుటుంబాలను పరామర్శించి సన్మానించారు.

3లో..



# నేడు సద్దుల బతుకమ్మ

## సిద్ధమతున్న ఆడబిడ్డలు

మన సాంస్కృతిక ప్రతిబింబం.. తొమ్మిది రోజుల పూల పండుగలో చివరి రోజైన సద్దుల బతుకమ్మను ఆదివారం జరుపుకొనేందుకు ఆడబిడ్డలు సిద్ధమవుతున్నారు. జిల్లావ్యాప్తంగా శనివారం నుంచే పెద్ద బతుకమ్మను పేర్చేందుకు పూలు కొనుగోలు చేస్తూ కనిపించారు. మరోవైపు ప్రజలు కుటుంబ సమేతంగా దసరా షాపింగ్ చేస్తుండడంతో మార్కెట్లో సందడి నెలకొంది. పండుగ కోసమని పట్నం నుంచి పల్లె బాట పట్టిన ప్రజలతో జాతీయ రహదారులపై వాహన రద్దీ కనిపించింది. ఆర్టీసీ బస్టాండ్లు కిటకిటలాడాయి.

– రామగిరి, అక్టోబర్ 21



నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్‌లో పూలు కోనుగోలు చేస్తున్న మహిళలు

5లో..